# ఎ లౌ స్టోరి

రచన:
శ్రీ కె. ఓం శివ

ఆదివారం కావడంవలన నా ఏకైక ఫ్రండ్ రమేశ్ ఊరు వెళ్ళడంవలన నేను ఆవేళ ఇంట్లోనే ఉన్నాను. బయట ఏదో పరిచితకంఠం విని బయటకు వచ్చాను. ఆమె పేరు చెప్పనే లేదుకదూ! పేరులోనే కాదు. ఆమె నిజంగానే ఒక కావ్యోద్రేకుడైన శిల్పి చేసిన ప్రతిమలాగే ఉంటుంది. అది ఆమె పేరు ప్రతిమ.

అసలు నాకు ప్రతిమతో పరిచయం బలే విచిత్రంగా జరిగింది. నేను రోజూ ఆఫీసు అయ్యాక హోటల్‌కి వెళ్ళడం అలవాటు. రోజులాగే ఆవేళకూడా హోటల్‌కివెళ్ళి టిఫిన్ ఆర్డరిచ్చాను. అదే హోటల్‌కి ప్రతిమ తన ఫ్రండ్‌తో కలసి రావడం, వాళ్ళు డబ్బులువున్న బేగ్ ఎక్కడో వదలి వచ్చామని తెలుసుకోవడం అంతా నా కళ్ళఎదుటే జరిగిపోయింది. వాళ్ళు టిఫిన్‌కి డబ్బులు ఎలా 'పే' చేయాలని చూస్తున్న సమయంలో నేను వాళ్ళ డబ్బులు 'పే' చేయడం అంతా కలలాగ జరిగిపోయింది. ఆ తరువాత ఆమె మళ్ళీ నాకు సినిమా థియేటర్‌లో కనిపించడం, నేను యిచ్చిన డబ్బులకు బదులుగా నాకు డ్రింక్ వగైరా ఇప్పించడం అంతా ఒకసారి జ్ఞప్తికొచ్చాయి.

తరువాత మళ్ళీ ఇదిగో ఇప్పుడే కనిపించడం. ఆమె నన్నుచూచి ఆశ్చర్యపోయింది.

'ఏమిటీ! మీరు ఉంటున్నది ఈ యింట్లోనేనా?'

'అవునండి, యిక్కడే ఒంటరిగానే అద్దెకు వుంటున్నాను.'

'మరి ఎప్పుడు పెద్దగా కనిపించరు. ఇది మా ఫ్రండ్ సూర్యంవాళ్ళ యిల్లే. నేను యిక్కడకు బాగానే వస్తుంటానే....'

'నేను రోజూ ఉదయం ఎనిమిదింటికే ఆఫీస్‌కి వెడతాను, తరువాత మా ఫ్రండ్‌తోకలసి రాత్రి తొమ్మిదికిగాని యిల్లు చేరను. ఆదివారం అయితే సరేసరి' అన్నాను, ఆమెని నాగదిలోకి ఆహ్వానించాను.

'నాగదిలోకివస్తూ, అబ్బ మీరు బ్రహ్మచారులైనా గదిని చాలా నీటుగా ఉంచారు.' అంటూ నా టేబుల్‌మీద ఉన్న 'మరణ మృదంగం' నవలను చేతిలోనికి తీసుకుంటూ, నాకు ఒకసారి ఈ పుస్తకం ఇస్తారా? ఇది ఎక్కడా దొరకటంలేదు. మీరు బలే సంపాదించారు' అంది.

నేను ఎన్నిసార్లు పలకరించి మాట్లాడినా 'ఆ. ఊ' అంటూ సమాధానం చెప్పిన ప్రతిమేనా, ఈమె. మౌనవ్రతులనుకూడా గలగల మాట్లాడించగలిగిన యండమూరికి ఒకసారి మనస్సులో ధన్యవాదాలు అర్పించుకొన్నాను.

---

మీకు తెలియదేమో - ఏ గ్యారంటి లేనిదే ఇలాంటి ఛాన్సులకై వేయి రెండువేలూ లిచ్చేవారున్నారు. ది ఈజ్ ఒన్లీ! పార్ ఎ ఛాన్స్ మిస్టర్. మీకు లక్కీ వుంటే గెలుపు మీదే. లేకపోతే బిజినెస్‌లో మీరిలాటరు అని సంతోషపడాలి అంతే.

ఇక తను భరించలేక పోయాడు. స్టాపిట్ .... ఇది న్యాయం.... అత్యాచారం.

'ప్లీజ్! గెటావుట్ :'

శ్రీహరి క్రోధావేశాలతో కంపించిపోతూ ఆఫీసరుపై విరుచుకుపడ్డాడు. ఆఫీసరుకు నోటివెంట రక్తం కారింది.

కాఫీ లాభం లేకపోయింది. పరిణామం?'

శ్రీహరిని అరెస్ట్ చేసారు.

'అతనిపేరు ఎక్స్చేంజ్ రికార్డులో లేనేలేదు. బదర్స్తీగా లంచం ఇస్తాను, ఆ షుగర్ కంపెనీకై ఉద్యోగానికి నా పేరు పంపించం దన్నాడు. నేను లంచం తీసుకోనంటే హత్య చేస్తానని నాపై విరుచుకుపడ్డాడు' పోలీసులకి ఆఫీసరిచ్చిన స్టేట్‌మెంటది!

---

ఎల్లప్పుడూ........
టి. ఎస్. హెచ్. వారి
* సైనిక్స్ * ఆర్. ఓ.
కలర్ బనిన్లనే
ఉపయోగించండి.



ఆంధ్రా మరియు ఒరిస్సా ఏజెంట్లు :—
దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం. 84, విశాఖపట్నం - 4.

మా ప్రత్యేక తయారింపులు ::
♦ 100% ఫైన్ ♦ పాయల్ ఫైన్
♦ జీప్పీ ఫైన్ ♦ మైసన్ ఫైన్
♦ రాకెట్ ఇంటర్ లాక్
R.K.S. KNITTINGS TIRUPUR
Phone: 22016
R.K. S. Knittings
Regd. No. 342215
43, Cauvery St, TIRUPUR - 638 602.

ఆ తరువాత కొద్దికాలంలోనే నేనూ, ప్రతిమ ప్రేమలో పడ్డాం. ఏమిటి, క్రిందపడ్డామనుకుంటున్నారా? లేదండి, బాబు, ప్రేమలో పడ్డాం.

• • •

బి యస్సీ ఫైనలియర్ ఎగ్జామ్స్ అయ్యాక ప్రతిమ నాతో చెప్పి, తన ఫ్రండ్స్‌తోకలిసి టూరు వెళ్ళింది. మాకు ఆ టైమ్‌లోనే ఆఫీసు ఇన్స్‌పెక్షన్ (Inspection) ఉంది. చాల వర్కు పెండింగ్‌లో ఉంది. క్షణం తీరికలేదు. అయినా ప్రతిమ ఎప్పుడొస్తుందా అని రోజులు లెక్క పెట్టుకుంటుండగా ఒకరోజు టెలిగ్రాం వచ్చింది.

'ప్రతిమా ఇజ్ సీరియస్ .స్టార్ట్ యిమిడియట్లీ' అంటూ క్రింద ఎక్కడనుంచి వచ్చిందో ఎడ్రస్ యిచ్చారు; అంత బిజీలోకూడా గాబరాగా బయలుదేరి విజయవాడ వెళ్ళాను. ఇచ్చిన ఎడ్రస్‌ప్రకారం ఆసుపత్రికి వెళ్ళాను. నేను వెళ్ళి చూసేసరికి ప్రతిమ బెడ్‌మీద పడుకొని ఉంది. ఏక్సి డెంటు ఎలా జరిగిందో అడిగి తెలుసుకున్నాను. కాలు యొక్కటి దుమ్ము చిట్లిందని కాలు తీసివేయవచ్చని తెలుసుకున్నాను. ఆస్థితిలో నాకు ఎందుకనో ఎక్కువసేపు వుండ బుద్ధివేయలేదు. ఆస్థితిలో ప్రతిమని చూడలేకపోయాను. వెంటనే బయలుదేరి విశాఖపట్టణం వచ్చేసాను.


• • •

నాకు ఆఫీస్‌లో (inspection) అయిపోయింది; ప్రతిమ ఊరినుండి వచ్చి వారం అయినా కలుసుకోలేక పోయాను. ప్రతిమదగ్గరకు వెళ్ళాలంటే ఏదో బెదురు. అజంతా శిల్పంలాంటి నాప్రేయసిని ఎలాగ చూడవలసి వస్తుందోనని బెదురు. అందుకే ప్రతిమను కలుసుకోలేక పోయాను. ఒకరోజు నేను ఆఫీసుకు బయలుదేరి వెళ్ళు తుండగా ఒక కుర్రాడు ఒక ఉత్తరం తెచ్చి ఇచ్చాడు.

'ప్రియమైన కుమార్‌కు,

నీ(???) ప్రతిమ వ్రాయునది. నీవు ఎందుకని నన్ను కలుసుకోలేకపోతున్నావో నేను ఊహించుకోగలను. ప్రేమ కోసం అంటూ నాచుట్టూ తిరుగుతూ ఏవేవో చెప్పినవన్నీ వట్టి అబద్ధాలేనా? 'ప్రేమ' అంటే వట్టి 'కామం' మేనా? మరేమి కాదా! నా కాలు తీసినారని నన్ను విడచిపెట్టుతున్నావా? నీకు ఏమైనా నామీద ప్రేమ మిగిలివుంటే ఈరోజు సాయంత్రం 6 గంటలకు నన్ను మా యింటిదగ్గర 'పెళ్ళి' చూపులలో కలుసుకోగలవు, లేనిచో మరి ఎప్పుడూ నీ ముఖం చూపించవద్దు. నీవు వస్తావని వేయికళ్ళతో ఎదురు చూచే.

నీ (?)
ప్రతిమ.



IS:4964-80 FINE

GIRI

ISI మార్కు గల గిరివారి అత్యుత్తమమైన తయారింపులు.

* గిరి ఫస్ట్‌క్వాలిటి * గిరిటెక్స్ * గిరి కూల్ టెక్స్ బనియన్లు

మరియు * డ్రమ్స్ & * బ్రీఫ్స్. వీటిని ఎల్లప్పుడూ వాడి ఆనందము పొందండి.

—: వివరములకు :—

GIRI TEX Phone: 21795

81-B, RAMAIAH COLONY - TIRUPUR - 638 602.

ఆ ఉత్తరం చదివాక నాకు ఒక్కసారి నామీద నాకే అసహ్యమేసింది. నేను ఎందుకని ప్రతిమను కలుసుకోలేక పోయాను. నేను ప్రతిమ శరీరాన్ని కాంక్షించానా? కాదు, కాదు. ప్రతిమను ఇప్పటికి నామనస్సులో దేవతగా కొలుస్తున్నాను. ఎలాగైనా ఈరోజు సాయంత్రం ప్రతిమవాళ్ళ యింటికి రమేశ్‌తో కలిసి పెళ్ళిచూపులకి వెళ్ళాలి అని నిశ్చయించుకొని ఆఫీసుకు బయలుదేరాను.

ఆఫీస్ లంచ్ అవర్లో రమేష్‌తో ఈవిషయం చెప్పాను. వాడు నీవు ఎంత ప్రేమించినా, కుంటిపిల్లని చేసుకొని ఏమి సుఖపడతావురా. ఎలాగైనా నామాటవిని ఆ పిల్లని మరచిపో, అంటూ ఎన్నోవిధాల నచ్చచెప్పాడు. కాని నాపట్టు వదల్లేదు.

* * *

మేము వెళ్ళేసరికి ప్రతిమ వాళ్ళ నాన్నగారు మమ్మల్ని లోనికి ఆహ్వానించారు. నేను ప్రతిమను ఎలాగ చూడవలసివస్తుందోనని ఊపిరి బిగబెట్టుకొని కూర్చొన్నాను. ప్రతిమను ఇద్దరాడవాళ్ళు వెరొక వైపునవుండి తీసుకొచ్చారు. నేను అనుకున్నట్టు ప్రతిమ కుంటుతూరాలేదు. మామూలుగానే నడుస్తుంటూ కొద్దిగా సిగ్గుపడుతూ వచ్చి మా ముందు కూర్చొంది. నాకు ఆశ్చర్యం వేసింది. అంటే.... అంటే .. నా ప్రతిమ కుంటిదికాదు. ఇది నాకు ఎంతో సంతోషాన్ని కలుగచేసింది. నేను చిలిపిగా ఆమె కళ్ళలోకి చూసాను. ఎవరికీ కనబడకుండా నన్ను వెక్కిరించింది. ఫార్మాలిటీస్ అన్నీ అయ్యాక నేను ఆమెతో రెండునిమిషాలు ఏకాంతంగా మాట్లాడాలన్నాను. దానికి సరేనని పెద్దలు అందరు కలసి (నాకు ఎవరు లేరు కాబట్టి నాతరపున పెద్ద 'రమేశ్' ఒక్కడే)' బయటకు వెళ్ళారు.

వాళ్లు పైకి వెళ్ళగానే ప్రతిమ చెవి పట్టుకొని 'ఏయ్, నాకు ఎందుకు అబద్ధం చెప్పావు' అని అడిగాను.

'ఆ.... చెవి వదులు మహానుభావా!' అంటూ చెప్పడం ప్రారంభించింది.

'నాకు నిజంగా ఏక్సిడెంటు జరగలేదు. అంతా నాటకం. నా ఫ్రండ్‌తో ఒక పందెం కాసాను, దానిఫలితమే ఇది. తను ఈనాటి యువకులోని ప్రేమ నిజమైన ప్రేమ కాదని, ఒట్టి కామమేనని - నేను కాదని, ఆవిషయమై మా ఇద్దరి మధ్యా చాలా వాదన జరిగింది.

'నాప్రియుడు ఎట్టి పరిస్థితులలోను నన్ను విడచిపెట్టి పోడని, ప్రేమ త్యాగాన్ని కోరుతుంది గాని, స్వార్థం కాదని పందెం కాసాను. అందుకే ఏక్సిడెంటు అయిందని మీకు టెలిగ్రాం ఇచ్చాం. అవునన్నట్టు ఆడాక్టర్ కూడా మా ఫ్రండే. అందుకే నాటకం అంతబాగా రక్తి కట్టింది' అంది.

Edited and Published by A.N. Raghavachar, No. 10, Murugesa Mudali St, Madras-600 079.
Printed by G. Kulasekaram at Giridhar Art Printers, 47, Badrian Street, Madras- 600 001.